# ఊపు

## జి. నరసింహామూర్తి



టైపిస్టు కనకారావు ఏ క్షణాన జన్మించాడో గాని ఎప్పుడూ ఆ టైపు మిషన్ మీదపడి బాదుకోవడమే!
ఒక్కొక్కరి వృత్తి ధర్మం అలాంటిది మరి!
ఎన్ని కోట్ల పేపర్లు టైపు చేశాడో యింత వరకూ యే కాలుక్యులేటరూ ప్రయత్నించ లేదు లెక్కకట్టడానికి.
కిటకిటా, దబదబా బాదుతూనే ఉంటాడు! ఆయనగారిదో బాదుడు బతుకంటే సరిగా సరిపోతుంది.
క్లర్క్స్ ఫైళ్ళన్నీ అతని టేబుల్ మీదగుట్టలుగా పడేసినా వాటిని అలాగే పెంచేస్తాడుగాని తాకడు. అమాంతంగా ఏమొస్తుందో టకటకా క్లియర్‌చేసి పారేస్తాడు ఎలక్ట్రానిక్ మిషన్‌లా.
టైప్ చెయ్యాల్సిన కాగితాలు కొండలుగ పెరిగిపోయినపుడు "ఏమయ్యా ఇలా రాసులుగా పోసి ఉంచుతావు మునిసిపాలిటీ చెత్త కుప్పల్లా-ఇవన్నీ ఎప్పుడు టైపు చేస్తావు?" అనడుగుతాడు హెడ్ క్లర్క్.
చార్జ్‌షీట్ ఇస్తానంటాడు వెంటనే అవ్వక పోతే.
అయినా సుఖంలేదు. అవలాగే ఉంటాయి అదనీ, ఇదనీ చిర్రుబుర్రులాడుతాడు హెడ్‌క్లర్క్.
ఏం చేసుకున్నా నాకు భయంలేదనట్టు మొండికేస్తాడు టైపిస్టు.
డిసిప్లెయిన్ యాక్షన్ ప్రారంభిస్తే పెద్ద తలనొప్పి వ్యవహారమని హెడ్‌క్లర్క్ చూసీ చూడనట్టు ఊరుకుంటాడు.
కనకారావుకి అమాంతంగా యేమవు తుందో ఏంటో రాత్రి రెండు గంట లయినా టైపు మిషన్ దగ్గర్నుంచి లేవ కుండా లేట్ అవర్స్ అయినా కేర్ చెయ్యక, అన్నపానాదులుమానేసి, అదే లోకం బావి బాది గుట్టలన్నీ క్లియర్ చేసేసి, తన టేబిల్ క్లియర్‌చేసేసి వెళ్ళిపోతాడు. అది అతని తంతు.
ఆ టైపు చేసినవన్నీ చూసి హెడ్ క్లర్క్ మాయాబజార్ సినిమా గుర్తు చేసుకుని హాయిగా ఊపిరి పీల్చుకుంటాడు.
అదీ వ్యవహారం ఆఫీసులో.
మనిషన్న తర్వాత ప్రతివాడికీ ఏదో అర్జంటు ఉంటుంది.
కనకారావుకి అర్జంటు వ్యవహారమొకటి తగిలింది. అది కూడా భూమి పంపకాల గొడవాయె. స్వంత ఊర్లో అదేదో సెటిల్‌చేసుకోకపోతే వాటాలతతంగంలో ఇబ్బందులొస్తాయి. అతనికి సెలవు కావాలి. సెలవంటే కావాలిగాని అంత సులువుగా ఇచ్చేసే పెద్ద మనుషులెవరు? ప్రాపకం కావాలి. ఇన్‌ఫ్లుయన్స్ చేయాలి.
కనకారావు హెడ్‌క్లర్క్ ప్రాపకంకోసం నాలుగు రోజులుగా సెలవు దరఖాస్తు పట్టుకు తిరిగాడు.
"ఆర్. యం. ఇనస్పెక్షన్ ఉండేలా

ఉంది కుదర్దు" అంటూ టక్కున కట్ చేసి కనకారావు సెలవు దరఖాస్తు వేపు కన్నెత్తి చూడలేదు. అది రాక్‌లో తెల్ల మొహం వేసుకుచూస్తోంది.

కనకారావు హెడ్‌క్లర్క్‌ని బతిమాలాడు. కుటుంబ గొడవలన్నీ చెప్పుకొన్నాడు. రెండ్రోజులు సెలవుదొరక్కపోతే రెండు లక్షల ఆస్తికి తనవాళ్ళు ఎసరు పెట్టేసేటట్టున్నారని సవినయంగా మనవి చేసుకున్నాడు.

హెడ్ క్లర్క్ హృదయం కరగలేదు.

అతడు సెలవు ధరఖాస్తుమీద రికమెండెడ్ అనీ రాయకపోతే ఆఫీసర్ పచ్చయింకు పెన్ను "యస్" గీయగలబలం పుంజుకోదు. అదిలేకపోతే తనకి గ్రాంట్ చేయాలని ఉన్నా దుస్సాధ్యం. ఎందుకంటే ఆఫీసు సూపర్‌వైజు చేస్తుంది నువ్వా నేనా అంటూ తనపవర్సు చూపెడతాడు సర్వీసులో చాలా ఢక్కాముక్కీలు తిన్న హెడ్‌క్లర్కు.

లీవ్‌లెటర్ సబ్మిట్ చేసి మూడ్రోజులైపోయింది.

దానికి అక్కడనుంచీ కదిలే ఖర్మలేదు. రిక్వెస్టు చేశాడు కనకారావు.

"ఐ డోంట్ కేర్. యూనియన్ లీడర్స్‌ని తీసుకొచ్చినా నా అభిప్రాయం మారదు, నీకు లీవు రికమెండ్ చేసేదిలేదు" కచ్చితంగా, ముక్కుసూటిగా, పెడసరిగా చెప్పేశాడు హెడ్‌క్లర్కు.

వెధవ ఉద్యోగం పోయినా ఫర్వాలేదు.



ఆబ్‌సెంట్ అయిపోతే?
అబ్బో యిప్పటికే రెండుసార్లు సస్పెండయ్యాడు పైగా చాలా చిల్లరుద్యోగాలు చేసి ంతర్వాత రికమెండేషన్‌మీద లంచంమీద కొట్టుకొచ్చిన ఉద్యోగం.

టైప్‌రైటర్‌లో కార్బన్ కాగితంలా నలిగిపోతోంది కనకారావు మనసు.

మంగళవారం పదిహేడో తారీకు.

కనకారావు పద్ధెనిమిదికల్లా ఊరు చేరుకోవాలి.

ఆవేళ హెడ్‌క్లర్కు బ్రాండ్ న్యూ డ్రెస్ వేసుకొచ్చాడు. చాలా ట్రిమ్‌గా తయారయ్యాడు. అతనివయస్సు పది సంవత్సరాలు తగ్గినట్టుంది.చుట్టో, బీడీయో ఉండే అతని నోట్లో ఆవేళ కాస్ట్లీ సిగరెట్ చాలా కాస్ట్లీగా కాలిపోతోంది.

సీటులో కూర్చొని సిగరెట్ రింగ్ పడలేదు

పెండింగు కాగితాల్లోంచి కనకారావు లీవ్‌లెటర్ బిర్రన లాగాడు.

వెనకా ముందూ, పైనా కిందా చూడకుండా 'లీవ్ రికమెండెడ్' అని రాసేసి కనకారావుని పిలిచేడు.

తన రూంలో దిగులుగా కూలబడిన కనకారావుకి భయంగానే ఉంది పిలిచి ఏం చివాట్లు పెడతాడోనని.

నెమ్మదిగా వెళ్ళేడు.

"ఎందుకయ్యా నీ లీవ్‌లెటర్ ఇలా పెండింగ్‌లో పడుంది. ఇలాటి పెండింగులంటే నాకసహ్యం" అన్నాడు అంతవరకూ దాని సంగతేమీ తనకు తెలియనట్టు.

"మీ రేకదండీ పెండింగ్‌లో పడేసింది" భయంగా సమాధానమిచ్చేడు. ఎక్కడ పిచ్చికుక్కల్లా మీద కురుకుతాడోనని.

"దట్సాల్‌రైట్ - నేను రికమెండ్ చేస్తున్నా - నేను ఆఫీసరుతో చెబుతాను ఏదో అర్జంటు పనన్నావు కదూ వెంటనే ప్రయాణం అయి వెళ్ళిపో క్విక్ - అవసరమైతే ఎక్స్‌టెన్షన్ కావాలంటే రాయి. డోంట్‌వర్రీ-నేనీ ఆఫీసుకి సూపర్‌వైజర్ని - ఓకే"

కనకారావు చేతులెత్తి నమస్కరించలేదు గాని అంతపనీ మనసులో చేసి, "థాంక్స్" చెప్పేసి సెక్షన్‌నుంచి వెళ్ళిపోయేడు.

అంతా ఆశ్చర్యపోయారు.

ఆఫీసుకి టైం ప్రకారం రావలసి వచ్చే ఆఫీసరు ఆవేళ గంట ఆలస్యంగా వచ్చారు.

అయన బహు నెమ్మదస్తుడు. చీమ తన కాళ్ళకింద ఎక్కడపడి చస్తుందోనన్న భయం. భూతదయ అమితం. అందుకే ఆఫీసరంటే అంతగా భయం ఉండదు ఎవ్వరికీను.

అంత శాంత స్వభావుడూ సడన్‌బ్రేక్



గవర్నమెంట్ హాస్పిటల్లో ఓ డి.యం.వో గారు ఓ డాక్టరు తయారుచేసిన మరణ ధృవపత్రం చూశారు.
అందులో "మరణమునకు కారణము" అని ఉన్నచోట ఆడాక్టరు సంతకం కనిపించింది. ఆయన వెంటనే ఆ డాక్టరుకి తిప్పి పంపిస్తూ ఓ నోట్ రాశారు.
"కారణం మీరే అయుండవచ్చుగానీ వైద్యశాస్త్రానికి సంబంధించిన కారణం కూడా ఏదయినా రాస్తే బావుంటుంది!"




వేసేసి స్కూటర్ దిగేశాడు బాంకులో చొరబడడానికొచ్చిన బందిపోటులా.
ముఖం కరకర లాడుతోంది. ఫోన్ అన్ చేయడం ఆలస్యమయినందుకు ఆఫీస్ బోయ్‌మీద కస్సుమన్నాడు.
అర్ధాంతరంగా ఉప్పెన వచ్చినట్టుంది ఆఫీసుకి.
ఓ క్లర్కు అర్జెంటు ఫైలు లోపలకు తీసుకెళ్తే–"ఇందులో అర్జెంటేంటయ్యా, ఇదోరోజు ఆలస్యమయితే గవర్నమెంటు ఆగిపోదు–తీ స్కె ళ్ళు" అన్నాడు కటువుగా.
అర్జెంటు కాకపోయినా అర్జెంట్‌గా ట్రీట్ చేసే ఆఫీసరు అలా అర్జెంటు వ్యవహారం సహితం గడ్డిపరకలా తోసిపుచ్చడం అబ్బో అనిపించింది అందరికీ.
అటెండెన్సు రిజిష్టరు ఆఖరికెప్పుడోపట్టుకెళ్తే ఏమీ చూసీ చెయ్యకుండా తన సిగ్నేచరు పారేసే ఆఫీసరు అటెండెన్సు రిజిష్టరు పట్టమ్మన్నాడు.
టైపిస్టు పేరు ముందు "ఎల్" అంటే లీవ్ మార్కు!
ఆఫీసరు అప్పారావుగారికి కంపరమెత్తిపోయింది.
బెల్ నొక్కాడు
అది సైరన్‌లా మోగింది.
పొద్దునె తిట్ల ఫలహారం కడుపునిండా ఆరగించిన ఆఫీస్ బోయ్ గజగజలాడుతూ లోనికెళ్ళాడు.
"హెడ్‌క్లర్కుని పిలు" అప్పారావుగారి కంఠం ఖంగుమంది.
ఆఫీస్ బోయ్ ఎగిరి గంతేసి బయట పడ్డాడు.
హెడ్‌క్లర్కుని పిలుచుకెళ్ళాడు.
హెచ్.సీ మామూలు కంటే మహా గ్రేస్‌ఫుల్‌గా లోనికెళ్ళాడు. అయన అటువంటి ఆఫీసర్లనెందరినో చూసిచూసి లెక్కపెట్టడానికి వీలులేకుండా బట్టతలవాడైపోయాడు.
"వాటీజ్ దిస్ నాన్సెన్స్" -బాంబులా పేలాడు ఆఫీసరు.
హెడ్ క్లర్కుకి తలవాచిపోయేలా



క్షీరసాగర్ తన మధుమతితో బీచిలో కూర్చుని కబుర్లు చెప్తున్నాడు
"అవునూ! ముద్దు పెట్టుకోవడం అనారోగ్యం అంటారు నిజమేనా" అడిగాడతను
"ఏమో నాకు తెలీదు మరి! నేనెప్పుడూ......"
"ముద్దు పెట్టుకోలేదు కదూ?"
"కాదు! నేనెప్పుడూ అనారోగ్యానికి గురికాలేదు!"

ఇంగ్లీషులో ప్రారంభించేరు.
"నా పర్మిషన్ లేకుండా నీఅంతట నీవు లీవ్ రికమెండ్ చేస్తావటయ్యా? ఎక్కడా టైపిస్టు?"
"వెళ్ళిపోయాడండీ. యీపాటికి రైలెక్కేసి ఉంటాడు" కొద్దిగా కంగారు ప్రారంభమయింది.
"రైలెక్కేశాడో, రైలే అతనిమీద ఎక్కేసిందో తక్షణం వెనక్కి లాక్కురావాలి ఓ.కే. యూ కెన్ గో" గ్యాస్ సిలెండరు మల్లే పేలి వెలిగిపోతున్నాడు ఆఫీసర్.
ఇతగాడికివేళ యేం ముంచుకొచ్చింది అనుకుంటూ ఏందుకయినా మంచిది తన పొజిషన్ చూపించుకోవాలని "నేను ఆఫీస్ హెడ్‌క్లర్క్‌ని" అన్నాడు కొంచెం ధైర్యంచేసి.
"నేను ఈ ఆఫీసుకి ఆఫీసర్ని - నాతో ఎక్కువ మాటాడితే మెమో ఇవ్వాల్సి వస్తుంది-అంతేకాదు శ్రీకాకుళం ఏరియాలో హెడ్ క్లర్క్ వేకెన్సీ ఒకటి ఇంకా అలాగే ఉండిపోయినట్టు తెలిసింది జాగ్రత్త."
పిల్లాజెల్లాగల హెడ్‌క్లర్క్ చల్లబడిపోయి తన సీటులోకొచ్చి చతికిలబడ్డాడు.
బట్టతలమీదున్న నాలుగు వెంట్రుకలూ సర్దుకున్నాడు. కాస్సేపు తల రెండు చేతులమధ్యా పట్టుకుని అలా కూర్చుండిపోయాడు తీవ్రంగా ఆలోచిస్తూ—
ఎందుకిలా జరిగింది ఈ వెధవ టైపిస్టు విషయంలో?!
కుప్పలుగా టైపు చెయ్యాల్సినవి పెరిగిపోయినా పట్టించుకోనిరకం. అనుకున్నాడంటే అంతే వేగంతో అర్ధరాత్రయినా అలాగే టైపు చేస్తూ క్లియర్ చేసేస్తాడు. మూడ్రోజులు ముప్పతిప్పలు పెట్టి,అసలు గ్రాంట్ చేయనని మొరాయించిన తాను ఆఘమేఘాలమీద అర్జంటుగా గ్రాంట్ చేసేసి తన రిస్కుమీద సెక్షన్ నుంచి నుంచి ఎలా పంపేయడం జరిగింది?!
ఇక ఫైనల్ పాయింట్-
సాధుమూర్తి, శాంతిస్వభావుడు, డిగ్నిటీ రీజనింగ్‌తో వ్యవహారించే తెలివైన ఆఫీసర్ ముక్కూ మొఖమూ చూడకుండా కస్సున తన మీద తనో మిలటరీ డిక్టేటర్‌లా ప్రవర్తించడమేమిటి?
సైకాలజీలో మనిషికి కలిగే ఇమోషన్, మూడ్, ఇన్‌స్టింక్ట్, సెన్సేషన్, స్టిములేషన్ల సమ్మేళనం ఏమవుతుంది కడకి- ఈ మూడింటికీ సరైన ఇంగ్లీషు పదం దొరకలేదు అతనికి. కాని ఈ జెనిటిక్ ఫోర్సుకి అసరైన తెలుగుపదం?
ఆలోచించాడు మూడోనేత్రం విప్పి, అతనికి తక్కున తట్టింది.
"ఊపు" *